# ఈ సారికి అవే రూ.5 వేలు

- పాత పద్ధతిలోనే రైతు బంధు
- యాసంగి పెట్టుబడి సాయం పంపిణీ షురూ
- రైతుల ఖాతాల్లో జమకు ప్రభుత్వం నిర్ణయం
- తక్కువ విస్తీర్ణం నుంచి మొదలు
- జిల్లాలో 2.93 లక్షల రైతులు.. 6.23 లక్షల ఎకరాలు

సూర్యాపేట, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ) : యాసంగి సీజన్ రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు రూ.5 వేల చొప్పున ఇచ్చిన డబ్బులే ఇవ్వాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. కొత్త నిబంధనలు ఇంకా రూపొందించలేదంటూ పాత విధానంలో సాయం అందిస్తామని ప్రకటించింది. నెల రోజుల క్రితం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన రైతు బంధు డబ్బులు ట్రెజరీకి వెళ్లినప్పటికీ ఎన్నికల సంఘం ఆదేశాలతో నిలిచిపోగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిధులు విడుదలయ్యాయి. దాంతో మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా ఒక ఎకరం లోపు రైతులకు రైతు బంధు నిధులు బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం షురూ అయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 6.23 లక్షల ఎకరాలకు గాను 2.93 లక్షల మంది రైతులకు రూ.311 కోట్లు పెట్టుబడి సాయం అందనున్నది. కాగా అధికారంలోకి వస్తే రైతు బంధు పథకానికి బదులు రైతు భరోసా పేరిట ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే సీజన్ ప్రారంభం అవుతుండడం, సమయాభావం వల్ల విధివిధానాలు రూపొందించక పోవవడంతో పాత పద్ధతిన పెట్టుబడి సాయం అందజేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# యాసంగి పంటల వివరాలు నమోదు చేయాలి

కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

సూర్యాపేట, డిసెంబర్ 12 : జిల్లాలో యాసంగిలో రైతులు వేసిన పంటల సాగు వివరాలను పక్కగా నమోదు చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో యాసంగి సాగు వివరాల లెక్కింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి క్లస్టర్ల పరిధిలో సర్వే నంబర్ల ఆధారంగా పంటల వివరాలను క్రాఫ్ బుకింగ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ఉద్యాన వన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగును మరింత ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో డీఏఓ రామారావునాయక్, డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

బొడ్రాయిబజార్, డిసెంబర్ 12 : ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి పెన్షన్‌తో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఏఐజీడీఎస్, ఎన్‌యూజీడీఎస్‌ల సంయుక్త జీడీఎస్‌పీజేసీఏ ఆధ్వర్యంలో స్థానిక పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడీఎస్‌పీజేసీఏ సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి.నాగరాజు మాట్లాడుతూ.. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసు, అదనపు ఇంక్రిమెంట్లు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్, గ్రాడ్యుటీ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవ్‌లను 180 రోజుల వరకు దాచుకుని నగదుగా మార్చుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు ఓ.లింగయ్య, సత్యం, పుల్లయ్య, శ్రీకాంత్, సందీప దివ్య, అఖిల, నౌషిన్, మేరి, ఎల్లయ్య, గోవింద్, శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని పోస్టాఫీసు ఆవరణలో డాక్ సేవకులు నిరవధిక సమ్మెకు దిగారు. కేంద్రం తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మోత్కూరు, డిసెంబర్ 12 : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద సమ్మెకు దిగారు. కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు ఎండీ మౌలానా, జమాలుద్దీన్, రాంరెడ్డి, రాజమల్లు, వెంకటాచారి, ఉపేందర్‌రెడ్డి, నవ్య, ఎల్లస్వామి, రామచంద్రు, వెంకటయ్య, శ్రీకాంత్, బుచ్చయ్య, ఖలీల్, అంజలి పాల్గొన్నారు.



బొడ్రాయిబజార్ : పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు



మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

## సాధారణ కాన్పులు జరిగేలా చూడాలి : డీఎంహెచ్‌ఓ కోటాచలం



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

అర్వపల్లి, డిసెంబర్ 12 : గర్భిణులు సాధారణ కాన్పు అయ్యేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం సిబ్బందికి సూచించారు. మంగళవారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఓపీలో 15 శాతం రక్త పరీక్షలు తీసి సూర్యాపేట టీ హబ్ సెంటర్‌కు పంపించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్ మణిదీప్, సీహెచ్‌ఓ చరణ్, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు పోతుగంటి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 12 : ఈ నెల 16, 17 తేదీల్లో ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి, సాహితీవేత్త పోతుగంటి వీరాచారికి ఆహ్వానం అందింది. 30గంటల 30నిమిషాల 30సెకన్ల పాటు నిర్విరామంగా ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాల్లో కవితాగానం చేయాల్సిందిగా వీరాచారిని నిర్వాహకులు కోరారు.



వీరాచారి

## మహిళలకు ఆరోగ్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, డిసెంబర్ 12 : ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహిళలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మంగళవారం 32 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

- ఏంఈఓ బాలూనాయక్



అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మండల నోడల్ అధికారి ఎల్లయ్య

నాగారం, డిసెంబర్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి బి.బాలూనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్ల భాషా, గణిత సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ఎఫ్ఎల్ఎన్ ప్రగతి, అభ్యసన, పిరియడ్ ప్లాన్, అసెస్‌మెంట్ తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వాసం ప్రభాకర్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఓ పల్స వెంకన్న, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, డీఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అర్వపల్లి : తొలిమెట్టు విద్యార్థుల భవిష్యత్‌కు నాంది కావాలని మండల నోడల్ అధికారి బి.ఎల్లయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం జడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్‌లో తొలిమెట్టు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్పీలు నాగరాజు, శ్రీధర్, సీఆర్పీ వెంకట్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చాంప్లా, రవీందర్‌రెడ్డి, సయ్యద్, చంద్రారెడ్డి, సుధారాణి, సునీత, కరుణాకర్, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయిలు, భిక్షం, విజయలక్ష్మి పాల్గొన్నారు.


केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

కోదాడ శాఖ–13445, # ప్లాట్ నం. 19 నుండి 22, టౌన్ సెంటర్ ప్లాజా, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, భవానీ నగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా– 508206 (TS)Ph No. 08683-253900, Mob: 9440905406 Email ID : cb13445@canarabank.com

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 27,13,015/- (ఇరవై ఏడు లక్షల పదమూడు వేల పదిహేను రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత **శ్రీ మహమ్మద్ ఖాజా హబీబుద్దీన్** (రుణగ్రహీత) తండ్రి మహమ్మద్ అబ్దుల్ గఫార్, ఇం.నం. 3–224/2/ఎ, నయానగర్, రాయల్ అపార్ట్‌మెంట్, కోదాడ, సూర్యాపేట్ జిల్లా–508206 మరియు హామీదారు శ్రీ మహమ్మద్ నిసార్ ఫాతిమా (హామీదారు) భర్త Md. ఖాజా హబీబుద్దీన్, ఇం.నం. 3–224/2/ఎ, నయానగర్, రాయల్ అపార్ట్‌మెంట్, కోదాడ–508206, సూర్యాపేట్ జిల్లా – 508206 వారిని కోరుతూ 09.02.2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత/హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **25 జూలై, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 28,46,959/-** (ఇరవై ఎనిమిది లక్షల నలభై ఆరు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ, వ్యయాలు, చార్జీలతో సహా సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, కోదాడ శాఖ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**ఆస్తి వివరణ:** తెలంగాణ–508206, సూర్యాపేట జిల్లా, కోదాడ టౌన్ మరియు మున్సిపాలిటీ బ్లాక్ నం.3, సర్వే నం.159లో 220 చ.గజాల విస్తీర్ణం, నం. 3–224/2/ఎ కలిగిన ఇల్లు. **సరిహద్దులు:** ఉత్తరం: కె. మాధవరావు ఇల్లు, దక్షిణం: మునిసిపాలిటీ రోడ్డు, తూర్పు: మునిసిపాలిటీ రోడ్, పడమర: పూసపాటి రామారావు ఇల్లు.

**తేది: 06.12.2023** | **సం/– అధీకృత అధికారి,**
**ప్రదేశం: కోదాడ** | **కెనరా బ్యాంక్.**



केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

కోదాడ శాఖ–13445, # ప్లాట్ నం. 19 నుండి 22, టౌన్ సెంటర్ ప్లాజా, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, భవానీ నగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా– 508206 (TS)Ph No. 08683-253900, Mob: 9440905406 Email ID : cb13445@canarabank.com

**స్వాధీనతా ప్రకటన [సెక్షన్ 13(4)] (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) (ఇక మీదట చట్టంగా రిఫర్ చేయబడును) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 13,91,792 (పదమూడు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత : శ్రీ రాళ్ళబండి రామకృష్ణ రాజు,** తండ్రి వెంకట నర్సరాజు మరియు శ్రీమతి రాళ్ళబండి లీలావతి (కో–అప్లికెంట్), ఇం.నం. 1–16, వైరా, తాటిపూడి, ఖమ్మం జిల్లా – 507165 మరియు **హామీదారులు:** శ్రీ చీదెళ్ళ శ్రీనివాస్, తండ్రి చీదెళ్ళ రామయ్య R/o ఇం.నం. 11–136/1–బి/1, అంబేద్కర్ కాలనీ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఎదురుగా, కోదాడ మండలం–508206 వారిని కోరుతూ **25.04.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత/హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8 & 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **25 జూలై, 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏదేని లావాదేవీలు **రూ. 13,47,877 (పదమూడు లక్షల నలభై ఏడు వేల ఎనిమిది వందల డబ్బై ఏడు రూపాయలు మాత్రమే)** + దానిపై వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు కెనరా బ్యాంక్, కోదాడ శాఖ చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 (8)లోని నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**ఆస్తి వివరణ:** తెలంగాణ–508206, సూర్యాపేట జిల్లా, కోదాడ టౌన్ మరియు మున్సిపాలిటీ, మునగాల మండలం, ఆకుపాముల గ్రామం వద్ద లే అవుట్ నం.4/2011లో గల 199.62 చ.గజాల విస్తీర్ణం, సర్వే నంబర్లు 597/2, 597/4, 598/1, 598/3, 599/1, 599/2, 599/3, 600/1, 600/2, 602/1, 602/2, 602/3,602/4, 605/5, 603, 604/2/సి, ప్లాట్ నం. 272లో RCC రూఫ్డ్ నివాస ఇల్లు మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 271, దక్షిణం: ప్లాట్ నం. 273, తూర్పు: 40అ. గ్రామ పంచాయతీ రోడ్, పడమర: ప్లాట్ నం. 330

**తేది: 06.12.2023** | **సం/– అధీకృత అధికారి,**
**ప్రదేశం: కోదాడ** | **కెనరా బ్యాంక్.**